# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు



వివరాలు 4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 18, నవంబర్ 2025
www.prajajyothinews.com



## బీజేపీ కార్యకర్తల్లారా ఒక్కఎన్నిక ఓడిపోగానే..

# కుంగిపోవద్దు భవిష్యత్తు మనదే

**ఎంపీ ఈటెల రాజేందర్.**

సికింద్రాబాద్ గాయత్రిగార్డెన్ లో ఎర్తుపాటు చేసాయినా మీడియా సమావేశం లో మాట్లాడుతున్న ఎంపీ ఈటెల రాజేందర్.భానుక నర్మద

బోయినపల్లి , నవంబర 17. (ప్రజా జ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గత ఆరు నెలల నుండి కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ఎన్నికల కార్యాచరణ ప్రారంభించినప్పటికీ భాజపా ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం మూలంగానే జూబ్లీహిల్స్ లో ఓటమి ఎదురైందని , జూబ్లీహిల్స్ లో ఓడినంత మాత్రాన భాజాప కార్యకర్తలు నాయకులూ కుంగిపోవద్దు అని భవిష్యత్తు బీజేపీ దేనని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఈ క్రమం లో సోమవారం సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ గాయత్రి గార్డెన్ లో బీజేపీ నాయకులూ కార్యకర్తలు , కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద లతో కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హుజురాబాద్ దుబ్బాక ఉప ఎన్నికలలో డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 9 ఉప ఎన్నికలు జరగగా అందులో ఏడు సందర్భాలలో అధికార పార్టీ గెలిచిందని రెండింట్లో భాజపా గెలిచిందని గుర్తు చేశారు.

వివరాలు 6లో..

## కృంగిన ట్రంక్ లైన్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



వివరాలు 2లో..

## ప్రేక్షకులను అలరించిన నాట్యతోరణం




వివరాలు 2లో..

# కృంగిన ట్రంక్ లైన్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్17(ప్రజాజ్యోతి)** ఎల్.బి.నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ లో కుంగిన ట్రంక్ లైన్ రొడ్డును స్థానిక అధికారులు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఇట్టి ట్రంక్ లైన్ నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జనాభా పెరిగి అట్టి లైన్ సామర్థ్యానికి మించి డ్రైనేజి నీరు వస్తుందని అన్నారు. పద్మావతి కాలనీ నందు కుంగిన డ్రైన్స్ నందు మరమ్మతులు చేస్తున్న పక్కన ఉన్న చెరువులోని నీరు ఇట్టి డ్రైన్స్ లోకి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. డ్రైన్ నీరు పక్కన ఉన్న బాతుల చెరువు,కుమ్మరికుంట చెరువులోకి వెళ్ళడం వల్ల చెరువులు మురికి కూపాలుగా మారుతున్నాయన్నారు. కావున యుద్ధప్రాతి ప్రాతిపదికన ట్రంక్ లైన్ పనులు ప్రారంభం చేసి ప్రజలకు డ్రైన్స్ సమస్యల నుంచి విముక్తి కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి పనుల నేపథ్యంలో మూడు,నాలుగు రోజులు కాలనీవాసులకు కొంతమేర ఇబ్బందులు వస్తాయని కాలనీవాసులు అధికారులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పక్కన అడ్డుగా ఉన్న స్తంభం పక్కకు జరపాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి పనులు పూర్తి అయ్యాక చెరువులో ఉన్న చెత్త చెదారం తీసివేసి చెరువును సుందరికరణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు మహేందర్,వాహిణి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,భాస్కర్ సాగర్,గుడాల మల్లేశ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాయితీకి ప్రతీకగా నిలిచిన ఆటో డ్రైవర్‌ను పోలీస్ లు



**హైదరాబాద్, 17 నవంబర్ (ప్రజా జ్యోతి ):** చిలుకలగూడ పోలీస్ స్టేషన్ సీఐ డిండికి చెందిన ఆటో డ్రైవర్ హరిలాల్ ని పోలీసులు ఘనంగా సన్మానించారు. పూర్తి వివరాల్లోకి వెళితే మెట్టుగూడ అయ్యప్పస్వామి ఆలయం వద్ద దిల్సుఖ్‌నగర్ కు చెందిన జనకిరామ్ ఆటోలో రూ. 1. 5 లక్షల నగదు ఉన్న బ్యాగ్‌ను మర్చిపోయారు. ఆటో డ్రైవర్ ఆ డబ్బు కు ఆశ పడకుండా నిజాయితీగా యజమానికి తిరిగి అందజేశారు. ఇలాంటి నిజాయితీగల హరిలాల్ సమాజానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచారు ని ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ కు ఈ చిరు సత్కారం పోలీసుల మధ్యలో జరిపించడం ఆనందంగా ఉందని చిలకలగూడ పోలీసులు తెలిపారు.

# ప్రేక్షకులను అలరించిన నాట్యతోరణం

## - ఐదురకాల నృత్యరీతులు.. జుగల్‌బందీ కూడా
## - కరతాళ ధ్వనులతో నిండిపోయిన శిల్పకళావేదిక






**శేరిలింగంపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** ఒకటి కాదు.. రెండు కాదు.. ఐదు రకాల నృత్య రీతులతో పాటు జుగల్‌బందీని కూడా కలగలిపి ప్రదర్శించిన నాట్యాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా అమృత కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నృత్యపండుగ.. హైటెక్ సిటీలోని శిల్పకళావేదికలో ఆదివారం నగరవాసులను అలరించింది. సాయంత్రం 4 గంటల నుంచి దాదాపు రెండున్నర గంటల పాటు భరతనాట్యం, కూచిపూడి, కథక్, మోహినీఅట్టం,ఒడిస్సీ, జుగల్‌బందీ రీతులను పలువురు నర్తకులు, నర్తకీమణులు ప్రదర్శించారు. 40 మందికి పైగా నాట్యకారులంతా అత్యంత హృద్యమైన రీతుల్లో నాట్యభంగిమలు చూపించడంతో శిల్పకళావేదిక మొత్తం కరతాళధ్వనులతో నిండిపోయింది. ఈ సందర్భంగా అమృత కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రాజేష్ పగడాల మాట్లాడుతూ... అశేష ప్రేక్షకాదరణ వల్లే మేం నాట్యతోరణం కార్యక్రమాన్ని ఇన్నేళ్లుగా హైదరాబాద్‌లో నిర్వహించగలుగుతున్నాం. ఇది మాకు మరో మైలురాయి. ఇన్నాళ్ల పాటు చేసిన ప్రయత్నాలు, ఎన్నో రాత్రులు చేసిన కృషి, రిహార్సల్స్, ప్రణాళిక.. ఇవన్నీ కలిపి గుదిగుచ్చిన మాలగానే ఈ నాట్యతోరణం రూపొందింది. అందుకే.. మీ అందరికీ కృతజ్ఞతతో, రెట్టించిన ఉత్సాహంతో ప్రేక్షక మహాశయులందరినీ మా ఐదో వార్షిక కార్యక్రమం నాట్యతోరణానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాం. సోమవారం మేం చూపిస్తున్నది కేవలం నాట్యాలు మాత్రమే కాదు.. ఐదేళ్ల నిబద్ధత, ఎదుగుదల,సమిష్టి విజయాలు. మేం తొలిసారి నాట్యతోరణాన్ని రూపొందించినప్పుడు మా లక్ష్యం మీద మాకు చాలా స్పష్టత ఉంది. ఇది కేవలం మరో నృత్య కార్యక్రమంగా మిగిలిపోకూడదని, మన సంప్రదాయాన్ని గౌరవించే వేదికగా ఉండాలని, విభిన్న కళారూపాలను ఒక చోటుకు తీసుకురావాలని,యువ నృత్యకళాకారులు తగిన గౌరవాన్ని పొంది తమ ప్రతిభను కనబర్చడానికి ఒక వేదిక ఇవ్వాలని భావించాం,సాధించాం. ఒక ఆలోచనతో కూడిన ప్రయోజనాన్ని.. అత్యంత ప్రభావం చూపగల ఒక సంస్థగా మారిస్తే అదే అమృత కల్చరల్ ట్రస్ట్ అయ్యింది' అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చంద్రశేఖర్, అదనపు డీజీపీ అనిల్ కుమార్, ఆచార్య కళాకృష్ణ, సంగీత నాటక అకాడమీ అవార్డు విజేత దీపికారెడ్డి, మైహోం గ్రూప్ వైస్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు, సాయి సిల్క్స్ కళామందిర్ వ్యవస్థాపకుడు, ఎండీ చలవాది ప్రసాద్, కేఫ్ నీలోఫర్ ఛైర్మన్ అనుముల బాబూరావు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఉషారామన్, పీఆర్ డిజైన్ హౌస్ సీఎండీ పార్వతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ఎస్ఎస్.రావుకు తెలంగాణ మేధావుల ఫోరం ఘన సన్మానం



**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) :** గత 26 ఏళ్లుగా నిర్విరామంగా హైకోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తూ నిరుపేదలకు న్యాయం శాస్త్రంపై, చట్టాలపై అవగాహన శిబిరాలను నిర్వహిస్తున్న ప్రముఖ హైకోర్టు న్యాయవాది సోమ శ్రీనివాసరావు(ఎస్ఎస్.రావు)ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కరికి నియమించే హైకోర్టు అడ్మినిస్ట్రేటర్ జనరల్, అఫీషియల్ ట్రస్ట్ ఆఫ్ తెలంగాణ నియమించినందుకు తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ నేతృత్వంలో శాలువా, జ్ఞాపిక పూలమాలతో హైకోర్టులోని తన చాంబర్లో సోమవారం ఘనంగా సన్మానించారు. తనను నియమించిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు సహకరించిన మంత్రులు, శ్రీధర్ బాబు, సీతక్క, మాజీ మంత్రి కె.జానరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎస్.రావు గతంలో ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ శాఖలలో 25 ఏళ్లుగా అనేక న్యాయపరమైన సమస్యలను, పార్టీ కార్యకర్తలకు తన శిబిరాల ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ వాదుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి డిఎల్.పాండు, తెలంగాణ హైకోర్టు మాజీ ప్రధాన కార్యదర్శి నరేందర్, సీనియర్ న్యాయవాది శ్రీకృష్ణశర్మ, శాతవాహన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు వెంకటరెడ్డి, న్యాయవాది డివి.శ్రీకాంత్, యువ హైకోర్టు న్యాయవాది కుమారి కె.అఖిల, టి.ఐ.ఎఫ్ కో-ఆర్డినేటర్ జి.వేణుగోపాల్ తదితరులు ఎస్ఎస్.రావును ఘనంగా సన్మానించి అభినందించారు.

# వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుంది

## - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి శాలువతో ఘనంగా సత్కరించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ%ొ% ప్రధానోపాధ్యాయులు శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయన్నారు. 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంలో వెలకట్టలేని సేవలందించి, ఎలాంటి మచ్చ లేకుండా ఒక క్రమశిక్షణతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దక్కించుకుని ఎలాంటి చెడ్డ పేరు లేకుండా కృషి చేసినటువంటి వారికి, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుందని వారి శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ రంగారెడ్డి అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల పిఆర్టియు అధ్యక్షులు హనుమంతు, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, కొండాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,పి ఆర్ పి యు నాయకులు శివరాజ్, అనంత్ రెడ్డి,నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం 'శ్రావణి ఆద్యం'

## -ప్రారంభించిన తెలంగాణ ఇంటెలిజెన్స్ ఎస్పీ శిరీష రాఘవేంద్ర



**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రావణి హాస్పిటల్స్ సంస్థ 'శ్రావణి ఆద్యం' పేరుతో తల్లి, బిడ్డల కేంద్రాన్ని తెలంగాణ ఇంటెలిజెన్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శిరీష రాఘవేంద్ర చేతుల మీదుగా ప్రారంభించినట్లు శ్రావణి హాస్పిటల్స్ ఫౌండర్, సీఈఓ శ్రావణి చెట్టుపల్లి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, దయాభావంతో కూడిన నిపుణుల నైపుణ్యంతో మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి టెక్నాలజీని, సంరక్షణతో తల్లికి ప్రాధాన్యత ఇచ్చే పద్ధతిని ఇంటెలిజెన్స్ ఎస్పీ శిరీష రాఘవేంద్ర ప్రశంసించినట్లు తెలిపారు.

## కార్డియోజెనిక్ షాక్‌లో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడిన కేర్ వైద్యులు



**హైదరాబాద్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తీవ్ర కార్డియోజెనిక్ షాక్‌లో ఉన్న హైదరాబాదుకు చెందిన 49 ఏళ్ల వ్యక్తికి అత్యవసర యాంజియోప్లాస్టీ చేసి ప్రాణాలను కాపాడినట్లు కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేర్ హాస్పిటల్స్ కు వచ్చిన రోగికి సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ చెరుకు పరీక్షలు చేసి అత్యవసర ఇమేజ్ గైడెడ్ యాంజియోప్లాస్టీ విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఎడమ ప్రధాన ధమనిలో ఉన్న అడ్డంకిని తొలగించి, ఎడమ ప్రధాన కరోనరీ ధమనిలో స్టెంట్‌ను అమర్చారని, దీంతో రక్తప్రసరణ సవ్యంగా పునరుద్ధరించబడిందని తెలిపారు. రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడి, వెంటిలేటర్ నుంచి విడదీసి ఐదు రోజులకే డిశ్చార్జ్ చేశామన్నారు.

## ప్రమాదకర రహదారులపై చర్యలు వేగవంతం చేయాలని డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి ఆదేశాలు



**సికింద్రాబాద్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి ):** తార్నాక డివిజన్‌లో రహదారుల దుస్థితిపై ప్రజలు వ్యక్తం చేసిన ఫిర్యాదులను అత్యంత గంభీరంగా పరిగణించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన డిప్యూటీ మేయర్ తార్నాక పరిధిలోని ప్రమాదకర రోడ్లను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా అత్యవసర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొతోల్స్, చెత్తతో పాడైపోయిన లేన్లు, రాత్రివేళల్లో ప్రమాదాలకు కారణమయ్యే గుంతలను తక్షణమే సరిచేయాలని సూచించారు. మాన్సూన్ సీజన్‌కు ముందే ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు అన్నీ పూర్తిగా భద్రంగా ఉండేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో సికింద్రాబాద్ సర్కిల్ ఈ.ఈ సువర్ణ, డిప్యూటీ ఈ.ఈ మాధవి, ఏఈ వేణు, వర్క్ ఇన్స్పెక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి: "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండి మైసమ్మ చౌరస్తాలో కుకుడ ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , నర్సాపూర్ శాసన సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్లే స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో, విద్యాబోధనను ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఫిలాసఫీలో డాక్టరేట్ పొందిన యురో కిడ్స్ చైర్మన్ కుకుడా ఆంజనేయులు ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కోల్తూరి మల్లేష్, ట్రస్ట సభ్యులు రామేశ్వర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వివీరా హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవం

### ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి భారీగా స్పందన
### అన్ని వైద్య సేవలపై భారీ ఆఫర్లు ప్రకటించిన వివీరా









**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 17 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి కెప్టెన్ కుక్ సమీపంలోని ఆనంద్ నగర్ కాలనీలో గల వివీరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వివీరా హాస్పటల్ అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకుందన్నారు. ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ప్రజల నుండి భారీగా స్పందన రావడంతో జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్ట్ న్యూరాలజిస్ట్ జనరల్ సర్జన్ ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు షుగర్ బిపి థైరాయిడ్ బిఎండి పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారికి విలువైన తగు సలహాలు సూచనలు అందజేశారు. రక్తదాన శిబిరం ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, దాతలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ఇతర సందర్భాల్లో సరైన సమయంలో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని వారు పిలుపునిచ్చారు. ద్వితీయ వార్షికోత్సవం జరుపుకోవడం గర్వంగా ఉంది వివీరా హాస్పటల్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, మేనేజింగ్ డైరెక్టర్లు నాగబాబు, శ్రీకాంత్ యాదవ్, డైరెక్టర్ ధర్మతేజ గౌడ్ మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. అందరికీ అందుబాటులో మెరుగైన వైద్య సేవలను కార్పొరేట్ తరహాలో అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. నమ్మకంతో తమ హాస్పిటల్ వచ్చి అనుభవజ్ఞులైన వైద్యుల వైద్య సేవలను అందుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. వివిరాలో అన్ని అనారోగ్య సమస్యలకు వైద్య సదుపాయం కన్సల్టెంట్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ఉచిత మెగా ఆరోగ్య శిబిరంలో జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, న్యూరో, డయాగ్నోస్టిక్స్, రక్త పరీక్షలు, లివర్, కిడ్నీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వివీరా హాస్పటల్లో 24 గంటలు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఎక్స్క్యూటివ్ హెల్త్ చెకప్, మాస్టర్ హెల్త్ చెకప్, ఫీవర్ ప్రొఫైల్, డయాబెటిక్ ప్రొఫైల్, కార్డిక్ రిస్క్ మ్యాటర్స్, ఆంటీనాటల్ ప్రొఫైల్, పిసిఒడి, కంప్లీట్ ఇన్ ఫర్టిలిటీ ప్రొఫైల్, సర్వీసెస్, సర్జరీస్ వాటిపై ప్రత్యేక ఆఫర్ అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యూరో ఫిజీషియన్ డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ తలనొప్పి మెడ నొప్పి పక్షవాతం ఫిట్స్ జిపిఎస్ వంటి వాటికి మెరుగైన చికిత్స అందించబడుతుందన్నారు. న్యూరాలజీ టెస్టులు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్యాకేజీ రూపంలో భారీ డిస్కౌంట్ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ డాక్టర్ కీర్తి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వైద్య సేవల ధరలను తగ్గిస్తూ ప్యాకేజీ రూపంలో సగం ధరలకే అందరికీ అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. జనరల్ ఫిజీషియన్, న్యూరో ఫిజీషియన్, గైనకాలజిస్ట్, క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ, అందుబాటులో ఉంటారు కాబట్టి హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కళ్లకుంట్ల, డాక్టర్ మార ప్రమోద్ కుమార్, డాక్టర్ బి దేవి, డాక్టర్ గౌతమ్ గౌడ్, డాక్టరు గురవయ్య, బిజెపి జిల్లా నాయకులు సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, కాంగ్రెస్ నాయకులు చెన్న గౌని రవీందర్ గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, బిజెపి నాయకులు బండారి భాస్కర్, తుర్కయంజాల్ బిజెపి నాయకులు నర్సింహారెడ్డి, బిజెపి నాయకులు ఉగాది ఎల్లప్ప, పారంధ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి లేని సమాజం నిర్మిదాం.

### -పాలభిందెలు శ్రీనివాస్ సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి




**కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)** బాచుపల్లి మండల పరిధిలో విచ్చలవిడిగా గంజాయి సేవించు అనేక ప్రాంతాలలో కత్తులతో దాడులు జరుగుతున్నాయి. ఆ దాడులను అరికట్టాలని అని సీపీఐ ఆధ్వర్యంలో బాచుపల్లో సీఐ సి. సతీష్ కి పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ గృహ కల్ప, డబుల్ బెదురూమ్ అనేక ప్రాంతాలలో గంజాయి సేవించే వారి సంఖ్య రోజు పెరుగుతుంది అని గుర్తు చేశారు. గంజాయి సేవించడం వల్ల మతిస్థిమితం లేక నేటి యువత అనేక దారుణలకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇందుకు సాక్షంగా గత కొద్దీ రోజుల క్రితం జాగతగిరిగుట్ట లో పట్టపగలే నడిరోడ్డు పై కత్తులతో దాడిచేసుకున్నారు అని, అలాగే నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో దాడులు జరిగాయి అని అన్నారు. నేటి యువతను తల్లి,తండ్రులు ప్రతి రోజు గమనిస్తూ ఉండాలి. ఒకవేళ పిల్లలు గంజాయికి బానిస అయ్యారు. అని తెలిస్తే వెంటనే వారు అదుపులో పెట్టి గంజాయి సేవించ కుండా తల్లి తండ్రులు చర్యలు తీసుకోవాలని అని అన్నారు. అలాగే పోలీస్ అధికారులు ఇక్కడ గంజాయి బ్యాచులు వున్నారో అక్కడ గస్తీలను పెంచాలి. తనిఖీ ప్రతి రోజు జరగాలి. మేము కూడా సీపీఐ పార్టీగా స్థానిక అన్ని పార్టీ నాయకులను కలిసి అఖిలపక్షంగా ఏర్పాటు అయి అన్ని పార్టీలను కలుపుకొని గంజాయి లేని సమాజానికి నిర్మించే విదంగా చార్యలు తీసుకుంటాము అన్ని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య , పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు

### - బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాని అందజేసి,జననాయకుడిగా ఎమ్మెల్యే గా మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని మరియు జన నాయకుడిగా జన సమస్యలను పరిష్కరిస్తూ,జననేతగా నిలవాలని అన్నారు. నవీన్ యాదవ్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరిన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. నవీన్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది యాదవులు రాజ్యాధికారం దిశగా ముందడుగు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్,సర్పంచుల పూర్వ వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్, పాములేటి యాదవ్, కరీంనగర్ చిగుర్ల రాజు యాదవ్, అందిన కిరణ్ యాదవ్, యాదవులు పెద్ద ఎత్తున బీసీ నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి: "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద



**కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండి మైసమ్మ చౌరస్తాలో కుకుడ ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , నర్సాపూర్ శాసన సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్లే స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో, విద్యాబోధనను ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఫిలాసఫీలో డాక్టరేట్ పొందిన యురో కిడ్స్ చైర్మన్ కుకుడా ఆంజనేయులు ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కోల్తూరి మల్లేష్, ట్రప్స సభ్యులు రామేశ్వర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లి, శ్రీకృష్ణ గౌడ్స్ లో విజయవంతంగా ముగిసిన 'ఎలిగెన్స్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 1

### 'బి ఎలిగెన్స్ కమ్యూనిటీ టోర్నమెంట్‌లో పవర్ స్ట్రైకర్స్ ఆధిపత్యం
### ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ ఘన పోరాటంతో ద్వితీయ స్థానం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల పోచంపల్లి శ్రీకృష్ణ గౌడ్స్ లో ఆదివారం జరిగిన 'ఎలిగెన్స్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ %–% సీజన్ 1' ఘనంగా ముగిసింది. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ క్రీడా పండుగలో మొత్తం ఆరు జట్లు పాల్గొని తమ నైపుణ్యంతో ప్రేక్షకులను అలరించాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లు: 1. ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్, 2. మ్యాన్ వారియర్స్, 3. ఎలిగెన్స్ వారియర్స్, 4. ఎలిగెన్స్ ఈగుల్స్, 5. పవర్ స్ట్రైకర్స్, 6. ఫ్యూజన్ స్ట్రైకర్స్ ఉన్నాయి. ఈ సిరీస్ మొత్తం ఉత్కంఠభరిత ఆట తీరుతో సాగింది. ఇందులో పవర్ స్ట్రైకర్స్ జట్టు అద్భుతమైన ప్రతిభ ప్రదర్శనతో కప్‌ను కైవసం చేసుకుంది. ఈ జట్టులో ముఖ్యంగా ఆల్ రౌండర్ నరసింహ బౌలింగ్, బ్యాటింగ్ లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అదేవిధంగా బాలకృష్ణ నాయకత్వంలోని ఈ జట్టు ఫైనల్ మ్యాచ్‌లో దూకుడైన ఆటతీరుతో ప్రేక్షకుల మన్ననలు పొందింది. కష్టమైన పరిస్థితుల్లో దుర్గారావు అద్భుతమైన బ్యాటింగ్ చేసి ప్రేక్షకుల మనలను పొందాడు. అతను చేసిన పరుగులు జట్టుకు కీలకంగా మారాయి. ఇక ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ జట్టు కూడా శ్రీకాంత్ పసుపులేటి నాయకత్వంలో శక్తివంతంగా పోరాడి రన్నరప్‌గా నిలిచింది. ప్రతి మ్యాచ్‌ను ఉత్కంఠభరితం చేసిన ఈ జట్టు ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఫైనల్ మ్యాచ్లో మొదటగా బ్యాటింగ్ చేసిన పవర్ స్ట్రైకర్స్ జట్టు నిర్ణీత 20 వార్లలో 7 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. టార్గెట్ చేదనలో ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ జట్టు కేవలం 15.5 ఓవర్లలో 88 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి శ్రమించిన నిర్వాహకులకు, ముఖ్యంగా శ్రీనివాస్ యాదవ్‌కు, పాల్గొన్న జట్లు, అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో ఏకతా భావాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని నిర్వాహకులు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఈ క్రీడా మహోత్సవం క్రీడాభిమానులకు ఒక గుర్తుండిపోయే అనుభూతిని అందిస్తూ విజయవంతంగా ముగిసింది.

# పిడిఎస్ యు నూతన కమిటీ ఎన్నిక

### - చేవెళ్ల డివిజన్ అధ్యక్షునిగా బొజ్జి శ్రీకాంత్
### - డివిజన్ కార్యదర్శిగా మ్యాతరి అశోక్



**చేవెళ్ల నవంబర్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో ప్రగతి శిలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు) చేవెళ్ల డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ... విప్లవ విద్యార్థి ఉద్యమంలో పిడిఎస్ యు చెరగరాని చెదిరిపోని చరిత్ర లిఖించిందని ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకొని నేడు దేశవ్యాప్తమై పిడిఎస్ యు అర్థ శతాబ్దంకి పైగా విద్యార్థుల గొంతుకగా పనిచేస్తూ ఉజ్వలమైన చరిత్రను సృష్టించింది అని అన్నారు. పి.డి.ఎస్.యు కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మాత్రమే పరిమితం కాకుండా నిరుద్యోగ, మహిళ, రైతంగా,కార్మిక, ఉద్యమాలకు బాసటగా నిలిచిందని అన్నారు. పి.డి.ఎస్.యు సమాజానికి అవసరమైన ఎంతో మంది గొప్ప డాక్టర్లను, న్యాయవాదులను, టీచర్లను, ప్రొఫెసర్లను, ఇంజనీర్లను, ప్రజా ఉద్యమ నాయకులను, రాజకీయ నాయకులను, సృష్టించి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యిందని అన్నారు. 50 సంవత్సరాలుగా విద్యార్థుల గొంతుకగా నిలుస్తూ నిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశిలా పోరాటాలు చేస్తూ పిడిఎస్యు లక్ష్యాలైన శాస్త్రీయ విద్య, సమ సమాజం నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం కృషి చేస్తూ విద్యార్థులను కూడగట్టి ఉద్యమిస్తుందని అన్నారు.

**పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ నూతన కమిటీ ఎన్నిక**

డివిజన్ అధ్యక్షుడుగా బొజ్జి శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మ్యాతరి అశోక్, ఉపాధ్యక్షుడిగా అజయ్, సహాయ కార్యదర్శిగా రఘుపతి, కోశాధికారి గా హరీశ్వర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు జైపాల్, రాజు, సాయిరాం, టింకు, తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్‌పేట్ డివిజన్ లో సీసీ రోడ్డు పలు అభివృద్ధి పనులు పూర్తిచేయాలి:

### - కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్




**శేరిలింగంపల్లి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ – 21, డిప్యూటీ కమిషనర్ ని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి చందానగర్ సెక్షన్, 15వ డివిజన్ మేనేజర్ ని కలిసి సమస్యలను వివరించి, వెంటనే పరిష్కరించాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హుడా కాలనీ అరోహన్ స్కూల్ వద్ద మంచినీటి పైప్ లైన్ లీకేజ్ తో మంచినీరు గత 15 రోజుల నుండి వృధా అవుతున్నది కావున పైప్ లైన్ లీకేజ్ సమస్యను పరిష్కరించి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. హఫీజ్ పెట్ గ్రామం కుమ్మర బస్తీలో చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలి, సాయి నగర్ లోని హిందూ శ్మశాన వాటిక కు వెళ్లే దారి, నూతన సిసి రోడ్ వేయాలి అని కోరడం జరిగింది, అయొక్క శ్మశానవాటిక కు నిధులు కేటాయించి నీటి వసతి కోసం కొత్తగా బోరు వేయాలి , విద్యుత్ కనెక్షన్ ఇచ్చి మరికొన్ని వీధి దీపాలు,ఇతర కనీస వసతులు ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది. హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో పలు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు, రెండు సంవత్సరాలు పూర్తయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిధులుకేటాయించకపోవడంతో హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డు పనులు ముఖ్యంగా స్మశాన వాటికల అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభించకపోవడం, వాటికి కేటాయించిన నిధులు ఇతర పనులకు ఉపయోగించడం వల్ల, సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయకపోవడంతో అభివృద్ధి పనులు జరగడం లేదు,ప్రజలు నిత్యం ఉపయోగించే రోడ్లు, పనులు మొదలుపెట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,కావున సీసీ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి,అలాగే స్మశాన వాటికలో అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడగలరని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ రమణయ్య,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేవైఎం ఉపాధ్యక్షులు వినయ్ కుమార్,బీజేపీ నాయకులు నరసింహ,మల్లేష్,సదా శివం,ఇతరులు పాల్గొన్నారు.



## గుండ్లపోచంపల్లి యాదవ సంఘం అధ్యక్షుడిగా ఉనిగొర్ల నర్సింగ్ ఎన్నిక



**మేడ్చల్, నవంబర్ 17(ప్రజా జ్యోతి):** యాదవుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉనిగొర్ల నర్సింగ్ యాదవ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడిగా ఉనిగొర్ల నర్సింగ్ యాదవ్ ను, ఉపాధ్యక్షుడు అనిల్ యాదవ్, సెక్రటరీ సంపత్ యాదవ్, జాయింట్ సెక్రటరీ మురళీ యాదవ్, క్యాషియర్ పెంజర్ల మహేష్ యాదవ్, కమిటీ సభ్యులుగా మోహన్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, చంద్రయ్య యాదవ్, నాగమల్లయ్య యాదవ్, శంకరయ్య యాదవ్, రాము యాదవ్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట ప్రధాన రహదారిలో మద్యం షాపులు వద్దు



**కేశంపేట నవంబర్ 17 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలో షాద్నగర్ నుండి ఆమనగల్ వెళ్లే ప్రధాన రోడ్డుపై మద్యం షాపులు ఉండడంతో నిత్యం సందడి సందడిగా ఉండే ఈ ప్రధాన రహదారిపై మద్యం దుకాణాల ముందు వాహనాలు నిలుపుతూ బైక్ చోదకులకు బాటసారులకు వాహనదారులకు ఉదయం 11 గంటలు దాటింది అంటే సరి మద్యం కొనుగోలు చేయడానికి వచ్చే వ్యక్తుల రద్దీ మొదలై ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని షాద్నగర్ ఎక్సైజ్ సీఐ గారికి బీజేవైఎం జిల్లా అధికారిక ప్రతినిధి మల్తూకర్ శివాజీ వినతి పత్రం అందజేశారు ఇంతకుముందు మద్యం తాగి బైకు ప్రమాదాలలో చనిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఈ మద్యం దుకాణాలు ఇలానే ఉంటే ఇంతకుముందు జరిగిన ప్రమాదాలు మరల జరిగే ప్రమాదం లేకపోలేదని తెలిపారు మద్యం దుకాణాలు గ్రామము మధ్యలో ఉండడం ద్వారా యువత మద్యానికి అలవాటు పడి వాళ్ళ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇకనైనా ఈ మద్యం షాపులను గ్రామానికి దూరంగా ఉండే విధంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు నక్క చంద్రశేఖర్ శివ గౌడ్ శంకరాచారి శ్రీనివాసచారి దాసరి మహేష్ మల్లికార్జున్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సూరారం లో ఘనంగా "అయ్యప్ప మహా పడిపూజ"... ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)** 129 – సూరారం డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ హరిహరసుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హరిహర సుతుడు అయ్యప్ప దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అమృత రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో ఆప్తమాలజీ విభాగ అభివృద్ధికి కృషి

### – ఎల్విప్రసాద్ నేత్రాలయ ప్రతినిధుల వెల్లడి

**మేడ్చల్, నవంబర్ 17(ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఆప్తమాలజీ విభాగాన్ని ప్రపంచ శ్రేణిలో అభివృద్ధి చేయడానికి సాంకేతిక నైపుణ్యంతో పాటూ సహకారాన్ని అందించనున్నట్లు ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు ప్రకటించారు. సోమవారం ప్రపంచ ప్రఖ్యాత కంటి వైద్య నిపుణులు డా. నర్సింగ రావు డా. గుల్లపల్లి నాగేశ్వ రావులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైద్య చికిత్సలో కీలక పాత్ర పోషించనుందని అభిప్రాయపడ్డారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఘనాపూర్ గ్రామంలోలోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో కంటిన్యూస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా కంటి పరిస్థితులపై సమగ్ర అనే విషయంపై ప్రత్యేక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. మధు కె మోహన్, ఛైర్మన్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డా. మధు కే మోహన్ మాట్లాడుతూ మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, యల్ వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ లు కలసి పని చేయడం ద్వారా కళాశాలలోని ఆప్తమాలజీ వైద్య విభాగానికి లాభం చేకూరుతుందని అన్నారు. తద్వారా మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులతో పాటూ చికిత్స పొందుతున్న రోగులకు మంచి జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. యల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, వ్యవస్థాపకులు డా. గుల్లపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ మెడిసిటీ



ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తో కలసి యల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కలసి పని చేస్తుందని ప్రకటించారు. ఇలా రెండు సంస్థల మధ్య భాగస్వామ్యం ద్వారా ఇరువురుకి మేలు కలుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. యల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ అందజేసే సాంకేతిక పరిజ్ఞానంతో మెడిసిటి హాస్పిటల్ లోని ఆప్తమాలజీ విభాగాన్ని అత్యున్నత శ్రేణి కి చేరేలా పని చేస్తామని పేర్కొన్నారు భవిష్యత్తు పట్ల మంచి కలలు కనాలని అదే సందర్భంలో వాటిని సాధించేందుకు పట్టుదలతో పని చేయాలని సూచించారు.

# శిల్పారామములో గాంధీ శిల్ప్ బజార్ ఆల్ ఇండియా హ్యాండీక్రాఫ్ట్స్ మేళ



**శేరిలింగంపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** మెగాక్లస్టర్ కాంప్రెహెన్సివ్ హాండి క్రాఫ్ట్ క్లస్టర్ డెవలప్మెంట్ స్కీం లో భాగంగా డెవలప్ మెంట్ కమిషనర్ హాండి క్రాఫ్ట్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, భారత ప్రభుత్వంచే ఆమోదించబడి వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారు నిర్వహించే గాంధీ శిల్ప బజార్ ఆల్ ఇండియా హ్యాండీక్రాఫ్ట్స్ మేళా సోమవారం శిల్పారామం, మాదాపూర్ హైదరాబాద్ నందు ప్రారంభించబడుతుంది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రుతి పాటిల్, ఐ.ఐ.ఎస్, అడిషనల్ డైరెక్టర్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యునికేషన్, హైదరాబాద్,అతిథుల ుగా. కె.మధుకర్ బాబుగారు,జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, తెలంగాణా ప్రభుత్వం,ఏ.లక్ష్మణ రావు, రీజినల్ డైరెక్టర్ హాండి క్రాఫ్ట్,సదరన్ రీజియన్,డెవలప్ మెంట్ కమిషనర్ (హాండి క్రాఫ్ట్), కె.లక్ష్మ రెడ్డి,ఇంచాం మెంబర్ ఆఫ్ స్టాండిగ్ కమిటీ (సేఫ్టీ), మినిస్ట్రీ ఆఫి కోల్,.జి. కిషన్ రావు,ఐఎఎస్. స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం, ఎం.సువర్చల, అసిస్టెంట్ డైరెక్టర్ (హాండి క్రాఫ్ట్ ), హైదరాబాద్ సర్వీస్ సెంటర్ , డెవలప్ మెంట్ కమిషనర్ (హాండి క్రాఫ్ట్),పులి రాజారెడ్డి,హానరరీ ట్రేజరర్, ఏపిపిసి. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కాశ్మీరు,ఉత్తర ప్రదేశ్, బీహారు,తమిళనాడు,కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ,తెలంగాణా,ఢిల్లీ వంటి వివిధ రాష్ట్రాల నుండి పలు హస్తక ళల,చేనేత కళాకారులకు ఉచిత అవకాశం కల్పించబడింది. తదనుగంగా వారి హస్తకళల ఉత్పాదనలను ప్రదర్శించి,అమ్మకాలను ప్రోత్సహించబడుతుంది. కావున ప్రజలు ఈ ప్రదర్శనకు విచ్చేసి భారత సంస్కృతిలో భాగమైన పలు హస్తకళల ఉత్పాదనలను ప్రోత్సహించాలని కోరుచున్నాము అని కార్యక్రమ నిర్వహక సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ తరపున డాక్టర్. టి.శ్రీనివాస్ రఘు,డైరెక్టర్ జనరల్ తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గణపతి నృత్యాలయ నాట్యగురువులు రసీమాతి అనురాధ శిష్య బృందం పేరిణి,ఆంధ్రనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. వినాయక గద్యం,బ్రహ్మ గద్యం,రామచంద్ర య్య,దేవీస్తుతి, సంధ్య తాండవం మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# వైద్య వృత్తిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### - తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
### - పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో వైట్ కోట్ వేడుక

**చేవెళ్ల నవంబర్ 17(ప్రజా జ్యోతి):** వైద్య వృత్తిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం 2026-2027 విద్యార్థులకు వైట్ కోట్ వేడుక, క్యాడవరిక్ ఓత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాల చైర్మన్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. వైద్య విద్యార్థులు సేవాభావంతో మెలగాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్నో జన్మలెత్తితే తప్ప మానవ జన్మ రాదని ఇలాంటి పరిస్థితుల్లో మానవాళికి మంచి చేయాలని దృక్పథం ఆలోచన ఉండాలని సూచించారు. వైద్య వృత్తిలో ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ తమ వృత్తికి న్యాయం చేస్తామని మెడికల్ కాలేజీ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంటేడ్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ జోయారాణి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ గౌరీ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు జిఎం నాగేష్ ఎంజీఎం రవివర్మ సి ఓ ఓ అజిమ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ కార్యకర్తల్లారా ఒక్కఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దు భవిష్యత్తు మనదే

**.ఎంపీ ఈటెల రాజేందర్.**

**సికింద్రాబాద్ గాయత్రిగార్డెన్ లో ఎర్పుపాటు చేసాయినా మీడియా సమావేశం లో మాట్లాడుతున్న ఎంపీ ఈటెల రాజేందర్.భానుక నర్మద.**



**బోయినపల్లి , నవంబర 17. (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గత ఆరు నెలల నుండి కాంగ్రెస్ బిఆర్ఎస్ లు ఎన్నికల కార్యాచరణ ప్రారంభించినప్పటికీ భాజపా ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం మూలంగానే జూబ్లీహిల్స్ లో ఓటమి ఎదురైందని , జూబ్లీహిల్స్ లో ఓడినంత మాత్రాన భాజాప కార్యకర్తలు నాయకులూ కుంగిపోవద్దు అని భవిష్యత్తు బీజేపీ దేనని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఈ క్రమం లో సోమవారం సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ గాయత్రి గార్డెన్ లో బీజేపీ నాయకులూ కార్యకర్తలు , కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద లతో కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హుజురాబాద్ దుబ్బాక ఉప ఎన్నికలలో డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 9 ఉప ఎన్నికలు జరగగా అందులో ఏడు సందర్భాలలో అధికార పార్టీ గెలిచిందని రెండింట్లో భాజపా గెలిచిందని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో అధికార పార్టీ డబ్బులు చీరలు పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచిందని అన్నారు. కులం మతం ప్రాతిపదికన రాజకీయాలలో మనుగడ సాగించలేవని అన్నారు. బీహార్ లో భాజపా గెలుపు చారిత్రాత్మకమని అన్నారు. నగరంలోని కొన్ని బస్తీలు కాలనీలలో గ్రామీణ ప్రాంతాల కన్నా అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. నగరంలో పాలనా వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని, నగర జనాభాను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సమస్యలపై విన్నవిస్తామని అన్నారు. ఖాళీగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే కేటాయించాలని, పేదల ఇళ్ళను హైడ్రా కూల్చవద్దని కోరారు. ఈ ప్రభుత్వం కొలువుదీరి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యింది. హైటెక్ సిటీ ఫ్లైఓవర్ ల మీద తిరిగేటప్పుడు లండన్ న్యూయార్క్ లాగా కనిపిస్తుంది. కానీ బస్తీలు, కొత్తగా ఏర్పడ్డ కాలనీలలో పరిస్థితి దుర్భరంగా ఉంది. తాగునీరు కనెక్షన్లు, డ్రైనేజీ, రోడ్లు, సీసీ కెమెరాలు లేవు. రెండేళ్లలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు సంబంధించి ఒక్క రివ్యూ కూడా మంత్రులు నిర్వహించలేదు. అని అన్నారు . తాను స్వయంగా మంత్రి శ్రీధర్ బాబు ఇంటికి వెళ్లి రైల్వే, స్థానిక సమస్యల మీద అర్జీలు పెట్టి వచ్చాను. డబుల్ బెడ్ రూం కోసం తాను సచివాలయానికి వెళ్ళి మంత్రిని కలిశా కూడా రివ్యూలు లేవు అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గానికి ఎంపీగా పనిచేశారు అల్లాంటిది దేశం మొత్తంలోనే అత్యధిక జనాభా గలిగి 40 లక్షల ఓట్లు కలిగిన నియోజకవర్గం మల్కాజ్గిరి పార్లమెంట్ అని అన్నారు . డబుల్ బెడ్ రూం ఇళ్లలో మంచినీటి కనెక్షన్లు ఇవ్వలేదు, లిఫ్టులు లేవు అని తెలుపారు .

**డబుల్ బెడ్ రూం ఇళ్లు వెంటనే పంచాలి.**

లేదంటే పేదలే అందులోకి వెల్లసివస్తుంది అని హెచ్చరిస్తున్నాట్లు తెలిపారు.

వర్షాల వల్ల మోకాళ్ల లోతు గుంతలు పడ్డాయి. పదినిమిషాల ప్రయాణం గంట పడుతుంది. గుంతలు పడిన రోడ్లు హైదరాబాద్ ప్రజల పట్ల శాపంగా మారాయి. ఆక్సిడెంట్ అయ్యి చచ్చిపోతున్నారు. యుద్ధ ప్రాతిపదిక మీద ఈ రోడ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బాగు చెయ్యాలి అని డిమాండ్ చేసారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ను 450 కోట్లతో ఏర్పాటు చేసాము. కానీ అక్కడికి పోవడానికి రోడ్డు వేయడం లేదు. దీంతో స్టేషన్ వాడుకోవడానికి లేకుండా అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అన్నారు ఉచిత బస్సుకు వ్యతిరేకం కాదు.. కానీ దీనివల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. పైగా వారిపై విపరీతమైన చలాన్లు రాస్తున్నారు. ఇది ఆపాలని డిమాండ్ చేసారు . ట్రాఫిక్ కంట్రోల్ చేయడం లేదు కానీ చాలాన్ల మీద దృష్టి పెడుతున్నారు. ప్రజల శాపనార్థాలు తాకుతాయి అని

రెండు రోజులక్రితం ఒక పెళ్లికి పోతే సీఎం వస్తున్నాడు అని 35 నిమిషాలు ఆపారు. సీఎం కు హంగు ఆర్భాటం లేదు అని చెప్పుకుంటున్నావు కానీ ఈ ట్రాఫిక్ ఆపడంపై రివ్యూ చేసుకోమని గుర్తు చేసారు . హైడ్రా గాజుల రామారంలో వడ్డెర వాళ్లు వేసుకున్న చిన్న చిన్న గుడిసెలు కూల్చారు. కోర్టులు మొట్టికాయ వేసినా పట్టించుకోవడం లేదు. బడా బాబుల కబ్జాలు కూల్చండి తప్ప పేదల గుడిసెలు కావు అని తెలిపారు వీటన్నింటిపై సీఎం స్పందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు . లేదంటే తానే స్వయంగా ముఖ్యమంత్రిను కలిసి వీటిమీద దరఖాస్తు ఇస్తాను అని తెలిపారు .

ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజం. నా వ్యక్తిగత అభిప్రాయం.. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్ తో అధికారంలోకి రాలేము. కులం మతం పునాదిమీద రాజకీయాలు శాశ్వతంగా నడవవుఅని గెలిచిన ఓడినా. అధికారం ఉన్న లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని గుర్తుచేశారు వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందలమంది నాయకుల భవిష్యత్తు కోసం మాట్లాడుతున్నట్లు తెలిపారు . సీఎం మంత్రులు కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా అని నారాయణఖేడ్, పాలేరు లో, హుజూర్నగర్ లో, నాగార్జున సాగర్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అన్నిటిలో అధికార పార్టీ గెలిచింది. కేసీఆర్ అహంకారం అణచడానికి దుబ్బాకలో బీజేపీని గెలిపించారు అని గుర్తుచేశారు .

అన్యాయానికి న్యాయానికి. ఆత్మగౌరవానికి అహంకారానికి. ధర్మానికి అధర్మానికి జరిగిన హుజురాబాద్ ఎన్నికల్లో ధర్మం గెలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారు. స్వయంగా %ఎఎతీ% వచ్చి దళిత బంధు ప్రకటించినా గెలవలేక పోయారు. అని తెలిపారు బీహార్ ఎన్నికలు ఒక ప్రభంజనం. ట్రిపుల్ తలాక్ లాంటివి పని చేసాయి. ఒళ్ళు వంచి పని చేస్తే విజయం మనదే కార్యకర్తలు నాయకులు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు చూసి బాధపడకండి. భవిష్యత్తు మనదే. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం అందరం బాధ్యత తీసుకుంటున్నాం. ప్రజలకు సేవ చేయడం వల్లనే దేశ వ్యాప్తంగా బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తున్నారు. గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎం లను ఏదో చేశారని అంటున్నారు.. మరి జూబ్లీహిల్స్ లో ఇవిఎం మేనేజ్ చేశారా ? దొంగఓట్లు నమోదు చేయించారా? తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు మరి అక్కడ కూడా అలానే చేశారా ? మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా ? ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి. ఇలాంటి ఆరోపణలు కాదు. అని అన్నారు . బి ఆర్ ఎస్ సమయంలో ధర్మం అధర్మం ఎన్నిక జరిగినప్పుడు నేను, అహంకారానికి మధ్య ఎన్నిక జరిగినప్పుడు రఘునందన్ గెలిచారు. పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు. కిషన్ రెడ్డి నో ఇంకొకరిను బాధ్యులు చెయ్యలేం. జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేది. ఒకాయన అధికారం పోతుంది అని ఇంకొకరు సానుభూతితో పోటీ పడ్డారు. ప్రజలకు ఇప్పటి వరకు ఏం చేసావు, ఇక ముందు ఏం చేస్తావు అని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి. కులం మతం పునాదిమీద రాజకీయాలు శాశ్వతంగా నడవవు అనేది నా వ్యక్తిగత అభిప్రాయం అని మాది ప్రజాస్వామిక పార్టీ అందుకే గుజరాత్ లో ఇన్నేళ్లుగా పాలన నడుస్తుంది. అభివృద్ధితో పాటు భారత ఆత్మగౌరవం నిలబెట్టడం వల్లనే బీజేపీకి ప్రజలు పట్టం కడుతున్నారు. యాభై శాతం కంటే ఎక్కువ ముస్లిం జనాభా ఉన్న నియోజకవర్గంలో 25 ఏళ్ల మైథిలీ ఠాగూర్ విజయం సాధించడమే నిదర్శనమ్ అన్నారు . కార్యక్రమం లో బీజేపీ నాయకులూ , బానుక మల్లికార్జున్ , బి ఎన్ శ్రీనివాస్, మల్లారెడ్డి , అజయ్ కుమార్ గౌడ్ , రాకేష్ , శ్రీకాంత్ , టోపీ శంకర్ , విజయ్ ఆనంద్ , ప్రతీక్ జైన్ తదితరులు పాల్గున్నారు .

# లెనిన్ నగర్లో స్ట్రీట్ లైట్ ను ఏర్పాటు చెయ్యండి.

## ప్రజావాణిలో సీపీఐ నాయకులు వినతి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)** గాజులరామరం సర్కిల్ లెనిన్ నగర్ సి బ్లాక్ చౌరస్తా లో వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో మహిళలు అక్కడి నుండి వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారని, పోకిరీలు గంజాయి మందు సేవించి అర్ధరాత్రి సమయంలో గొడవలు అల్లర్లు సృష్టిస్తూ భయాన్ని సృష్టిస్తున్నారని కావున అక్కడ స్ట్రీట్ లైట్ ఇమాస్ లైట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సధనంద్,సాయిలు ,కుమార్,సత్యం,రవి,మధు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు



## ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో 18వ మహా పడిపూజ భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం.



**బోయిన్ పల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** అంజయ్య నగర్ కట్ట మైసమ్మ దేవాలయం %-% బోయిన చెరువు వద్ద శ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ భక్తి పారవశ్యంలో నిర్వహించారు. సుధాకర్ గురుస్వామి వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, భజనలు, దీపారాధనలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన భక్తులు నిర్వహిస్తున్న ఈ సంప్రదాయ కార్యక్రమాలను అభినందించారు. డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మల్లేష్ యాదవ్ తదితరులు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భవాని నగర్‌లో కుక్కల బెడద తీవ్రం.

**- కుక్కల బెడదపై స్థానికుల ఆగ్రహం.**

**- ప్రతిరోజూ పెరుగుతున్న కుక్కల సమస్యతో కాలనీ వాసులు ఇబ్బందులు.**



**బోయిన్ పల్లి, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి భవాని నగర్‌లో వీధి కుక్కల బెడద రోజు రోజుకు పెరిగిపోతుండడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతంలో సంచరిస్తున్న కుక్కలు వాహనదారులపైకి దూకే ప్రయత్నం చేయడం, పిల్లలు%-%మహిళలు భయంతో బయటకు రావడానికి సంకోచించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు నడుపుతున్న వారు కూడా ఈ కుక్కల కారణంగా ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులున్నాయని స్థానికులు తెలిపారు. పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం కనిపించకపోవడంతో జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి కుక్కల బెడదను తగ్గించే చర్యలు తీసుకోవాలని భవాని నగర్ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రాంతంలో తక్షణం కుక్కలను పట్టించే ప్రత్యేక బృందాలు నియమించి, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జగతగిరిగుట్ట ఆలయ భూములను కాపాడండి

## ప్రజావాణిలో సీపీఐ నాయకుల వినతి.




**కుత్బుల్లాపూర్ నవంబర్ 17(ప్రజా జ్యోతి)** సర్వే నెంబర్ 348/1 లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయనికి చెందిన భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని , కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూములు తమకు కేటాయించారని చెప్పి ప్రజలను మోసం చేసుకుంటూ అమ్ముకుంటున్నారని కావున ఆలయ భూములను కాపాడి ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని నేడు మండల రెవెన్యూ అధికారి అశోక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా గతంలో హైడ్రా కూల్చిన పలు ప్రభుత్వ భూముల్లో మళ్ళీ నిర్మాణాలు మొదలైనాయని కావున అట్టి వారి పై కూడా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏసురత్నం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ మండల నాయకులు సధనంద్, సాయిలు,కుమార్, రవి,మధు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలోని అట్లాంటాలో తెలంగాణ కనెక్ట్స్ 2025



**- డిసెంబర్ 6న ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్**
**- గౌరవ అతిథిగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్**

**శేరిలింగంపల్లి,నవంబర్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఈసీసీఐ) ఆధ్వర్యంలో అమెరికాలోని జార్జియా రాష్ట్రం అట్లాంటాలో డిసెంబర్ 6వ తేదీన ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ కనెక్ట్స్ 2025 %–% యూఎస్ఏ,అట్లాంటా బిజినెస్ సమ్మిట్' జరగనుంది. ఈ సమ్మిట్ కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ను గౌరవ అతిథిగా ఆహ్వానించారు. తెలంగాణ ఎన్ఆర్ఐలు, ఇతర భారతీయ మూలాలు ఉన్న పెట్టుబడిదారులు, గ్లోబల్ ఇన్వెస్టర్లను ఒకేచోటకు తేవడమే ఈ సమ్మిట్ ఉద్దేశం. ఈ కార్యక్రమానికి భారత కాన్సుల్ జనరల్ (జార్జియా) రమేశ్ బాబు లక్ష్మణన్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. తెలంగాణ కనెక్ట్స్ 2025 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో జరగనుంది. ఇది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కథను ప్రపంచ పెట్టుబడిదారులతో,ఎన్ఆర్ఐలతో అనుసంధానించే వ్యూహాత్మక వేదికగా నిలుస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులతో పాటు పరిశ్రమ,ఆవిష్కరణ, సస్టైనబుల్ డెవలప్మెంట్ రంగాలలో తెలంగాణను ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్య గమ్యస్థానంగా నిలబెట్టడమే లక్ష్యం. డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఎన్ఆర్ఐ సమాజంలోని ప్రముఖులు, గ్లోబల్ పెట్టుబడిదారులను ఉద్దేశించి మాట్లాడనున్నారు. తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న పెట్టుబడిదారుల అనుకూల విధానాలు, మౌలిక వసతులు, కీలక రంగాల్లో ఉన్న విశాలమైన భాగస్వామ్య అవకాశాలను ప్రత్యేకంగా వివరించనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ ఈరోజు ఆధునిక మౌలిక వసతులు, స్నేహపూర్వక విధానాలతో దూరదృష్టి గల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రపంచ స్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా అవతరించిందన్నారు. 'తెలంగాణ కనెక్ట్స్ 2025 యూఎస్ఏ'ప్రపంచ పెట్టుబడిదారులతో తెలంగాణను కలుపుతూనే, రాష్ట్రంలోని విస్తారమైన అవకాశాలను ప్రదర్శించే వ్యూహాత్మక వేదికగా నిలుస్తోందని తెలిపారు. తెలంగాణకు పెట్టుబడులను మరింత అనుకూలంగా మలిచేందుకు ఈ కార్యక్రమం ఉత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఈసీసీఐ) అధ్యక్షుడు కార్తిక్ మహేశ్వరం మాట్లాడుతూ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ను ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. అట్లాంటా సమ్మిట్లో మీ హాజరు ముఖ్యంగా తయారీ,మౌలిక వసతులు, పరిశ్రమ రంగాల్లో అవకాశాలను పరిశీలిస్తున్న తెలంగాణ ఎన్ఆర్ఐ పెట్టుబడిదారులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. తెలంగాణాలో విస్తరిస్తున్న ఉత్పాదక పర్యావరణ వ్యవస్థలోకి పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక వృద్ధిలో అర్థవంతమైన పాత్ర పోషించడానికి స్ఫూర్తిని అందిస్తుందని విశ్వసిస్తున్నామన్నారు.

తెలంగాణ కనెక్ట్స్ యూఎస్ఏ గురించి

తెలంగాణ కనెక్ట్స్ యూఎస్ఏ అనేది తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రూపొందించిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం. ఇది తెలంగాణ, అమెరికా వ్యాపారాలను అనుసంధానించడం,రెండు ప్రాంతాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంపొందించడం, తెలంగాణకు చెందిన సంస్థలు అమెరికా మార్కెట్లో అవకాశాలను అన్వేషించేందుకు ఒక వేదికను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ఆధారిత స్టార్టప్‌లు, పరిశ్రమలు,వ్యాపారాలు అమెరికాలో తమ ఉనికి కోసం అవసరమైన అవకాశాలను గుర్తించడమే కాకుండా,రెండు ప్రాంతాల మధ్య వ్యాపార,పెట్టుబడి సంబంధాలను మరింత బలపరచడంలో టీఈసీసీఐ తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది. తెలంగాణను ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఆర్థిక, పారిశ్రామిక కేంద్రంగా నిలబెట్టడమే ధ్యేయం.

# హత్య చేసిన మానవ మృగాలను తక్షణమే ఉరితీయాలి

**- సూత్రధారులను పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలి**
**- కులాంతర వివాహాలకు ప్రత్యేక చట్టం రూపొందించాలి**
**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్**



**చేవెళ్ల నవంబర్ 17(ప్రజా జ్యోతి):** షాద్ నగర్ లో దళిత యువకుడిని కుల దురహంకార హత్య చేసిన మానవ మృగాలను తక్షణమే ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్ డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్రశేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి విచక్షణరహితంగా దాడి చేసి పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన అమ్మాయి తండ్రి కావాలి వెంకటేష్ అతనికి సహకరించిన పాత్రధారులు తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆలిండియా అంబేద్కర్ విగ్రహ సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. గత నెల రోజుల కిందట ఎర్ర చంద్రశేఖర్ భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా వివాహం చేసుకున్నారని దీని జీర్ణించుకోలేని అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ మాటు వేసి మాట్లాడుకుందామని పెళ్ళికొడుకు అన్నను రాజశేఖర్ ను పిలిచి నవాబుపేట ఏరియాలో విపరీతంగా కొట్టి హత్య చేసి సజీవ దహనం చేయడం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డడం దారుణం అన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో కులాంతర హత్యలు దారుణమని కులాంతర వివాహలకు ప్రత్యేక చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి హత్యలు మరొకటి జరగకుండా ప్రభుత్వం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజశేఖర్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్ కేసుతో పాటు హత్యా నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజనసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కావలి గణేష్ సీనియర్ అంబేద్కర్ వాదులు బేగరి సత్తయ్య, ఎంజాల యాదయ్య, సున్నపు నర్సింలు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కుర్మల్ గూడ మెగా డ్రీమ్ సిటీ కాలనిలో పర్యటించిన మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 17,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని కుర్మల్ గూడ మెగా డ్రీమ్ సిటీ కాలనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వాటర్ పైప్ లైన్ మరియు రోడ్లను పరిశీలించారు. గతంలో తీర్మానం చేసిన పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డీఈఈ వెంకన్న గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కలని అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో నందీశ్వరాలయంలో అన్నాభిషేకం



**యాచారం, నవంబర్ 17, (ప్రజాజ్యోతి):** సోమవారం కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా మండల పరిధిలోని నందివనపర్తిలోని నందీశ్వరాలయంలో ప్రజల్లో, భక్తుల్లో ఆధ్యాత్మిక భక్తి భావం సంతరించుకోగా భక్త జన సందోహం నడుమ భక్తి శ్రద్ధలతో అర్చన, ప్రత్యేక పూజలు, అన్నాబిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల నుండి ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రజలు, మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు, ప్రజలకు అన్నప్రసాదాలు అందజేశారు. కార్తీక మాసం చివరి రోజు, కార్తీక మాసంలో భక్తి శ్రద్ధలతో శివుడిని పూజిస్తే అనేక దోషాల నుంచి విముక్తి లభించి పుణ్యం ప్రాప్తిస్తుందని ప్రజలు, భక్తులు విశ్వసిస్తారని అర్చకులు చెప్పారు. ఆయా గ్రామాల నుంచి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగా భక్తుల, ప్రజల రద్దీతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసి పోయింది.

# అంజయ్య గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన కార్పొరేటర్ ముద్దం



**బోయిన్ పల్లి, నవంబర్ 17. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్, ఆర్ఆర్ నగర్ రోడ్ నం. 10లో నివాసముండే జి. అంజయ్య గౌడ్ అనారోగ్యంతో ఆదివారం రోజున కన్నుమూశారు. ఆయన మృతి పట్ల స్థానికంగా విషాదచ్ఛాయ నెలకొంది. సోమవారం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వారి నివాసానికి చేరుకొని, అంజయ్య గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# పెండింగ్ లో ఉన్న కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఏఐసీసీ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 17,(ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏఐసీసీ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ లో న్యూ మధురా నగర్ కాలనీలోని రోడ్ నంబర్ 1లలో ప్రజా ప్రభుత్వం లో మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి మంజూరు చేసిన రోడ్ల పెండింగ్ పనులు ప్రారంభించడం జరిగింది. దీనికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డికి,ఏఐసీసీ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కి, 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సరస్వతి, అధికారులందరికీ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ మధురా నగర్, కాలనీ అధ్యక్షులు దెంది రాంరెడ్డి,జనరల్ సెక్రటరీ సోమయ్య యాదవ్,ఉపాధ్యక్షులు నాగిళ్ళ ప్రవీణ్, కోశాధికారి ఎమిరెడ్డి యాదిరెడ్డి, గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, నర్సింహా గౌడ్, గౌరవ కాలనీ సభ్యులు వెంకటేష్, విఠలచారి, రాకేష్, వెంకటేష్ యాదవ్, సుధీర్ రావు, శ్రీనివాస్ రావు,అనంత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, యాదయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గౌరవ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పల్లెబాట

- 6 గ్యారెంటీలు సహా ప్రభుత్వ పథకాలపై ప్రచారం
- మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 17, (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పల్లెబాట కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొననున్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రచారం తుక్కుగూడ, మహేశ్వరం, కందుకూరు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లను సందర్శించనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం కావటంతో తొలుత గ్రామస్థాయి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఎంచుకున్నారని కె ఎల్ ఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తోంది. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పల్లెబాటు పట్టారు కిచ్చెన్న. విపక్షాలు చేస్తున్న విషప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు జనం బాటను ఎంచుకున్నారు.

# కందుకూర్ రోడ్డు ప్రమాదం ఒక వ్యక్తి మృతి, మరో ఒకరికీ గాయాలు

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కందుకూర్ సి ఐ సీతారాం




**మహేశ్వరం, నవంబర్ 17, (ప్రజా జ్యోతి)** కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరొక వ్యక్తికి గాయాలు అయ్యాయి కందుకూర్ సి ఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు సాయంత్రం కేషంపేట మండలం బైరఖాన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ తండ్రి మల్లయ్య, వయస్సు 50 సం లు అను వ్యక్తి మరియు అదే గ్రామానికి చెందిన దన్నడి శేకర్ యాదవ్ తండ్రి కిష్టయ్య, వయస్సు 48 సంలు అను ఇద్దరు కలిసి వారి మోటార్ సైకిల్ పై కందుకూర్ నుండి బైరఖాన్ పల్లి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో జైత్వారం గ్రామం దాటిన సాయంత్రం 05:00 గంటలకు వారికి ఎదురుగా వస్తున్న క్రీక్ స్కూల్ బస్సు డ్రైవరు తన బస్సును అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి బైక్ కు టక్కరు ఇవ్వగా బైక్ పై ఉన్న ఇద్దరు క్రిందపడగ, బైక్ నడిపిన కుమ్మరి నారాయణ తలకు, కాళ్ళకు, చేతులకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు, బైక్ వెనకాల కూర్చున్న శేకర్ యాదవ్ కు కూడా కాళ్ళకు రక్త గాయాలు అయినాయి. వెంటనే గాయపడిన శేకర్ ను చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ట్రిడెంట్ ఆసుపత్రికి అంబులెన్సు లో తరలించినారు. ఇట్టి ప్రమాదములో చనిపోయిన కుమ్మరి నారాయణ ను పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుని బంధువులు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సి ఐ సీతారాం తెలిపారు.

## ప్రమాదానికి నిలయంగా

# కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు

- ఇది కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే రోడ్డా లేక క్రషర్లకు వెళ్లే రోడ్డా
- నిత్యం దుమ్ము ధూళితో ప్రమాదకరంగా మారిన పట్టించుకోని అధికారులు
- కూత వేటు దూరంలో కలెక్టర్ కార్యాలయం
- ఈ రోడ్డు గుండా కలెక్టర్ ఐఏఎస్ ఐపీఎస అధికారులు ప్రయాణిస్తున్న పట్టించుకోరా...
- క్రషర్ల పై చర్యలు తీసుకోవలసిన అధికారులు మౌనం ఎందుకు








**మహేశ్వరం, నవంబర్ 17, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వెళ్లే రహదారి ప్రమాదానికి నిలియంగా మారినా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మహేశ్వరం నియోజకవర్గం రావిరాల గ్రామం వండర్లా నుండి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో దాదాపుగా 8 క్రషర్ మిషన్లు ఏర్పాటు చేశారు. కలెక్టర్ కార్యాలయం వచ్చిన తర్వాత కూడా క్రషర్ మిషన్లను తొలగించకపోవడంతో నిత్యం దుమ్ము ధూళితో కలెక్టర్ కార్యాలయానికి వస్తున్న వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయానికి నిత్యం కలెక్టర్ వివిధ అధికారులు, కార్యాలయానికి వచ్చే ప్రజలు వీఐపీలు ప్రయాణిస్తూ ఉంటారు. అదే సమయంలో క్రషర్ నుండి డస్ట్ కంకరతో టిప్పర్లు అదే రోడ్డు మార్గం నుండి రాంగ్ రూట్లో ప్రయాణిస్తూ ఉంటాయి. చూడక ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి అదేవిధంగా దుమ్ముదులి కంకర కింద పడడంతో వాహనాదారులకు ఇబ్బందిగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కూత వేటు దూరంలో కలెక్టర్ కార్యాలయం ఉన్న క్రషర్ లను ఇక్కడ నుండి ఎందుకు తొలగించడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. క్రషర్లను ఎక్కడ నుండి తొలగించడంలో అధికారులకు ఎందుకు జాప్యం చేస్తున్నారని కారణం ఏమిటి అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఇక్కడి నుండి క్రషర్ లను పూర్తిగా తొలగించి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్తుంటే వచ్చే దుమ్ము దూళి చూస్తే ఇది కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే దారే నా లేక క్రషర్ వెళ్లే దారి అని అనుమానం వస్తుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి క్రషర్ లపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అట్టడుగు వర్గాలకే కాంగ్రెస్ తొలిప్రాధాన్యం




- ఇందిరమ్మ ఇళ్లల్లో దీపం వెలిగించిన కిచ్చెన్న
- కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన ఇందిరమ్మ లబ్దిదారులు
- మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 17, (ప్రజా జ్యోతి)** నాడు ఇందిరమ్మ నుంచి నేటి సీఎం రేవంత్ రెడ్డి వరకు అట్టడుగు వర్గాలకే తొలిప్రాధాన్యం ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ బాసగూడ, మహేశ్వరం మండలం నాగారం పడమటితండా, కందుకూరు పట్టణంలో నూతనంగా ఇందిరమ్మ ఇళ్లల్లో గృహప్రవేశం చేసిన లబ్దిదారులను ప్రత్యేకంగా కే ఎల్ ఆర్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సొంత ఊర్లో సొంత కుటుంబ సభ్యులతో ఉండేలా ఇందిరమ్మ ఇళ్లకు రూ. 5లక్షలు ఇస్తున్నామని చెప్పారు. ఊరు బయట ఎక్కడో కడితే డబుల్ బెడ్ రూమ్స్ కు వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడలేదని గుర్తు చేశారు. నాడు ఇందిరమ్మ కాలనీలను కట్టించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఏటా 3500 బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. మేస్త్రీలు333, కూలీలు, మెటీరియల్ కొరత లేకుండా ఉండేందుకు విడతలవారీగా పేదలకు గూడు కట్టిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. ఇల్లు లేని అమ్మ ఉండకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నేతలపై ఉందన్నారు లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి. ఇందిరమ్మ లబ్దిదారులతో కలిసి గృహప్రవేశం చేసి పేదోడి ఇంట దీపం వెలిగించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### డిఈఓ గా పాఠశాలను తనిఖీ చేసిన చిల్ల శ్రీజ





**కుల్కచర్ల,నవంబర్17 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహడ్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా విద్యాధికారిగా శ్రీజ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అంటూ ఆరదీశారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పే విధానాన్ని పర్యవేక్షించారు. మరో ఉపాధ్యాయుడు అయ్యిన చిల్ల వరుణ్ విద్యార్థులకు బయాలజీ బోధించారు. వారితో పాటు పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారు విద్యార్థులకు బాగా బోధించారు. అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులు ఆయా హెూదాలో హుందాగా కన్పించారు. బాగా విద్యాబోధన చేసిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఇది విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని, మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడానికి సహాయపడుతుందని వారు తెలిపారు.

## సిపిఐ బస్సు జాతాను విజయవంతం చేయాలి

### సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్



**కోడంగల్ నవంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ :** దేశ స్వతంత్ర్యం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలను, త్యాగాలను నేటి యువ తరానికి గుర్తు చేయడం కోసం ఈనెల గద్వాల జిల్లా కేంద్రం లొ ప్రారంభమైన బస్సుజాత మంగళవారం ఉదయం 10 గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుకొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు గంటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మిక, విద్యార్థి, రైతు, మహిళ, వ్యవసాయ కార్మిక, యువజన తదితర అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఆయా వర్గాల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3 వేల గ్రామాల్లో భూస్వాముల, దొరల ఆగడాల నుండి ప్రజలకు విముక్తి కల్పించి భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహెూత్తర చరిత్ర కలిగిన పార్టీ అని గుర్తు చేశారు. 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శిల్పారామంలో గాంధీ శిల్పా బజార్ ప్రారంభం

**2025, నవంబర్ 17:** హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న శిల్పారామంలో అఖిల భారత హస్తకళల ప్రదర్శన– గాంధీ శిల్పా బజార్ (జీఎస్‌బీ) ఈ రోజు ప్రారంభమైంది. దీనిని జౌళి మంత్రిత్వ శాఖకు చెందిన డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు) రూపొందించిన సమగ్ర హస్తకళల క్లస్టర్ అభివృద్ధి పథకం (సీహెచ్‌డీఎస్) పరిధిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్, హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) శ్రీమతి శ్రుతి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్కెట్ అవకాశాలను విస్తరించడం, హస్తకళా రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా కళాకారులకు దేశవ్యాప్తంగా ఆదరణ లభించేలా చేయడంలో కేంద్ర ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని శ్రీమతి పాటిల్ తెలియజేశారు. సంప్రదాయ చేతివృత్తులను ప్రోత్సహించడానికి, ఉపాధి కల్పనలో తోడ్పడటానికి, సుసంపన్నమైన భారతీయ వారసత్వాన్ని పరిరక్షించేందుకు జీఎస్‌బీ తరహా ఎగ్జిబిషన్లు కీలకమని ఆమె అన్నారు. హస్తకళా ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా కళాకారులకు చేయూత అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పరిశ్రమల డైరెక్టొరేట్ జాయింట్ డైరెక్టర్ (ఎంఎస్‌ఎంఈ) శ్రీ కె. మధుకర్ బాబు, శిల్పారామం ప్రత్యేకాధికారి శ్రీ జి. కిషన్ రావు, చెన్నై సదరన్ రీజియన్ డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు) ప్రాంతీయ సంచాలకులు శ్రీ ఎ. లక్ష్మణ రావు, హైదరాబాద్ హస్తకళల సేవా కేంద్రం డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు) అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి ఎం. సువర్చల, కోల్ ఇండియా ఇన్చార్జి, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ కె. లక్ష్మా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఉత్పాదక మండలి (ఏపీపీసీ) గౌరవ ట్రెజరర్ శ్రీ పులి రాజారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ రాష్ట్రాల నుంచి వచ్చిన హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులను ప్రదర్శించడానికి, వాటి అమ్మకాలను ప్రోత్సహించడానికి వీలుగా ఉచిత స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఫలితంగా గ్రామీణ జీవనోపాధికి తోడ్పాటు ఇవ్వడంతో పాటుగా, సంప్రదాయ కళా నైపుణ్యాలను స్వీకరించేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఉత్పాదక మండలి (ఆర్గనైజింగ్ బాడీ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టీ శ్రీనివాస రఘు మాట్లాడుతూ.. ఈ ఎగ్జిబిషన్ ను ప్రజలు సందర్శించి దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, కళా నైపుణ్యాన్ని




తెలియజెప్పే వివిధ రకాల హస్తకళలకు ప్రోత్సాహం అందిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. నవంబర్ 16 నుంచి 25 వరకు ఈ ఎగ్జిబిషన్ ను ప్రజలు సందర్శించవచ్చు. ఇది దేశం నలుమూలలకు చెందిన కళాకారులు రూపొందించిన హస్తకళలను వీక్షించి, కొనుగోలు చేసే అవకాశాన్నిస్తుంది.

# పనులు నిలిపివేయాలని ఆదేశం



### - నాలా, బఫర్ జోన్ లో కాంపౌండ్ వాల్ కడుతున్న స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**పరిగి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :** ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతూ, అధికారులు వచ్చారన్న కనీస మర్యాద కూడా లేకుండా పనులు చేపడుతున్నారంటూ రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు భవానీ థియేటర్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. నాలా, బఫర్ జోన్ ను ఆక్రమిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా కాంపౌండ్ వాల్ కడుతున్నారంటూ.... దినపత్రికలో వస్తున్న వరుస కథనాలకు సోమవారం అధికారులు స్పందించారు. పరిగి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 202, 20 లో భవాని థియేటర్ యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కడుతున్న కాంపౌండ్ వాల్ ను పరిశీలించారు. సర్వేయర్ కిరణ్, ఆర్ ఐ దివ్య , టౌన్ ప్లానింగ్ అధికారి పవన్, అసిస్టెంట్ నరేష్, ఇరిగేషన్ వర్క్ ఇన్స్ సెక్టర్ నర్సింలు తదితరులతో కలిసి నాలా బఫర్ జోన్ పక్కన కట్టిన కాంపౌండ్ వాల్ ను పరిశీలించారు. అంతేకాకుండా స్టీల్, కాంక్రీట్తో వాల్ కట్టడాన్ని ఆపివేయించారు. సర్వే చేసి నాలా, బఫర్ జోన్లను డిసైడ్ చేశాక కాంపౌండ్ వాల్ కట్టుకోవాలని ఆదేశించారు. కాంపౌండ్ వాల్ కట్టేందుకు అనుమతులు ఉన్నాయా అంటూ భవాని థియేటర్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ముందు కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు అనుమతి తీసుకుని కట్టుకొవాలని, లేదంటే కూల్చి వేస్తామని హెచ్చరించారు. సర్వే చేసి వచ్చిన రిపోర్టు తదుపరి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ , టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులు తెలిపారు. పనులు నిలిపివేస్తామంటూ అధికారుల ముందు తలాడించిన భవాని థియేటర్ యాజమాన్యం అధికారులు వెళ్లిన రెండు గంటలకే మళ్లీ కాంక్రీట్ వేసి కాంపౌండ్ వాల్ కట్టడం ప్రారంభించారు. ఎలాంటి అనుమతులు లేకుండా కడుతున్న కాంపౌండ్ వాల్ నిలిపివేయాలంటూ నోటీసు రెడీ చేసామని మున్సిపల్ కమిషనర్ సెలవులో ఉండటం వల్ల నోటీసు రేపు జారీ చేస్తామన్నారు.



